# 7587/2

## FACULTY OF ARTS

## M.A. (Final) Examination

TELUGU

**Paper I**

(Adhunika Kavithwam)

*Time* : 3 *Hours*] [*Max. Marks* : 100

**అన్ని** *ప్రశ్నలకు మార్కులు సమానము.*

1. ఈ క్రింది వాటిని సంగ్రహంగా వ్యాఖ్యానించండి: 8 × 2½= 20

(a) అమలిన శృంగార తత్త్వం (b) తృణ కంకణ విశిష్టత

(c) నాయని సుబ్బారావు కృతులు (d) మాతృగీతాల్లోని రసం

(e) శ్రీశ్రీ రచనలు (f ) అనుభూతి వాద కవిత

(g) గుంటూరు శేషేంద్ర రచనలు (h) ఏవేని ఇద్దరు అభ్యుదయ కవులు.

**ఎ భాగము**

2. (a) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి: 1 × 10 = 10

(i) తృణ కంకణ కావ్య వస్తువును వివరించండి.

లేదా

(ii) రాయప్రోలు తెలిపిన కులపాలికా ప్రణయాన్ని వివరించండి.

**బి భాగము**

(b) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి. 1 × 10 = 10

(i) విశ్వనాథ వారి రచనల్ని సమీక్షించండి.

లేదా

(ii) ''గిరి కుమారుని ప్రేమ గీతాలు'' ద్వారా విశ్వనాథ చెప్పదల్చుకున్నది ఏమిటి?

**ఎ భాగము**

3. (a) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి. 1 × 10 = 10

(i) మాతృగీతాల ద్వారా నాయని వారు ఇచ్చిన సందేశం ఏమిటి?

లేదా

(ii) ఋతు ఘోష ద్వారా శేషేంద్ర ఏం చెప్పాలనుకున్నారు?

**బి భాగము**

(b) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి.
$1 \times 10 = 10$

(i) నాయని రచనల్ని సమీక్షించండి.

లేదా

(ii) శేషేంద్ర రచనల్ని వివరించండి.

**ఎ భాగము**

4. (a) ఈ క్రింది వానిలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి.
$1 \times 10 = 10$

(i) శ్రీశ్రీ అభ్యుదయ భావాల్ని మహాప్రస్థానం ద్వారా చర్చించండి.

లేదా

(ii) మహా ప్రస్థానం ద్వారా శ్రీశ్రీ ఆశించిన సమాజ మార్పును విశ్లేషించండి.

**బి భాగము**

(b) ఈ క్రింది వాటిలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి.
$1 \times 10 = 10$

(i) తిలక్ ''అనుభూతివాద'' కవి చర్చించండి.

లేదా

(ii) అమృతం కురిసిన రాత్రి కావ్య వస్తువును సవివరంగా తెలపండి.

**ఎ భాగము**

5. (a) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి.
$1 \times 10 = 10$

(i) సి.నారే నాగార్జున సాగరం ద్వారా వ్యక్తం పర్చిన కాల్పనిక శక్తిని వివరించండి.

లేదా

(ii) సి.నారే రచనల్ని పరిచయం చేయండి.

**బి భాగము**

(b) ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** రెండు పుటలకు మించకుండా సమాధానం రాయండి.
$1 \times 10 = 10$

(i) అకాండ తాండవం ద్వారా బోయి భీమన్న చెప్పిందేమిటి?

లేదా

(ii) అకాండ తాండవం కావ్యంలో శైలి, కవితా వస్తువును వివరించండి.

# 7588/2

**FACULTY OF ARTS**

**M.A. (Final) Examination**

TELUGU

**Paper II**

(Adhunika Telugu Sahitya Vimarsha)

*Time* : 3 *Hours*] [*Max. Marks* : 100

అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $8 \times 2\frac{1}{2} = 20$

(a) విమర్శ స్వరూపం

(b) పీఠికలు

(c) కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి–నవలా విమర్శ సూత్రాలు

(d) కందుకూరి

(e) స్థాయీ భావతత్త్వం–బసవరాజు అప్పారావు

(f) నాచన సోముని నవీన గుణములు–రాళ్ళపల్లి

(g) హంస డింభకుల కథ

(h) కోవెల సుప్రసన్నాచార్య.

ప్రతి భాగము నుండి **ఒక** ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం రాయండి.

**ఎ భాగము**

2. (a) ఉత్తమ విమర్శకుడికి ఉండవలసిన లక్షణాలను పేర్కొనండి. 10

లేదా

(b) ప్రాచ్య పాశ్చాత్య విమర్శ–స్వరూప స్వరూపాలను వివరించండి.

**బి భాగము**

(c) ఆధునిక సాహిత్య విమర్శ ఆరంభ వికాసాలను తెలుపండి. 10

లేదా

(d) గ్రంథ పరిష్కరణలో తీసుకోవలసిన జాగ్రత్తలను విశదీకరించండి.

ఎ భాగము

3. (a) వెన్నేటి రామచంద్రారావుగారి విమర్శనాత్మక కవిత్వం ఎట్టిది? 10

లేదా

(b) పింగళి సూరనార్యుడు గ్రంథ మాధారంగా వింజమూరి రంగాచార్యుల సాహిత్య విమర్శను వివరించండి.

బి భాగము

(c) 'విమర్శక పారిజాతము'లో ప్రస్థావించిన విమర్శ పద్ధతులను తెలుపండి. 10

లేదా

(d) రాళ్ళపల్లివారి విమర్శ దృక్పథాన్ని వివరించండి.

ఎ భాగము

4. (a) రాయప్రోలు వారు ''రమ్యాలోకము'' ద్వారా వెల్లడించిన విషయాలను విశ్లేషించండి. 10

లేదా

(b) 'ఒకడు నాచన సోమన'లో జనార్ధుని దౌత్యములోని రచనా శిల్పమును విశ్వనాధ వ్యాఖ్యానించిన తీరును వివరించండి.

బి భాగము

(c) దువ్వూరి వారి రస రామణీయకమును గూర్చి వివరించండి. 10

లేదా

(d) 'రమ్యాలోకం''లో రాయప్రోలు వారు పేర్కొన్న రసౌచితిని గూర్చి రాయండి.

ఎ భాగము

5. (a) శేషేంద్ర కాలరేఖల గూర్చి విశ్లేషించండి. 10

లేదా

(b) నేటి కాలపు కవిత్వములో ఏమి కొవడిందని అక్కిరాజు ఉమాకాంతం భావించారో తెలుపండి?

బి భాగము

(c) శేషేంద్ర సాహిత్య విమర్శన దృక్పథాన్ని వివరించండి. 10

లేదా

(d) సాహిత్య వివేచనలో సుప్రసన్న చేసిన విమర్శ ధోరణి ఎలాంటిది?

# 7589/2

## FACULTY OF ARTS

## M.A. (Final) Examination

TELUGU

**Paper III**

(Bharateeya Alankara Sastram)

*Time* : 3 *Hours*] [*Max. Marks* : 100

**అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అన్ని ప్రశ్నలకు మార్కులు సమానము.

1. ఈ క్రింది వాటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. (8 × 2½ = 20)

   (a) అలంకార శాస్త్రం

   (b) ధర్ములు

   (c) గ్లాని

   (d) మిశ్ర కావ్యం

   (e) కావ్య ప్రయోజనం

   (f ) విద్యలు

   (g) నాంజి

   (h) ధ్వని నిర్వచనం.

ప్రతి భాగము నుండి **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి.

**ఎ భాగము**

2. (a) రుయ్యకుడి అలంకార దృక్పథం గురించి రాయండి. 10

   లేదా

   (b) భరతుడు ప్రప్రథమ అలంకారికుడు చర్చించండి.

**బి భాగము**

   (c) రస ఉత్పత్తి వాదాలను చర్చించండి. 10

   లేదా

   (d) నాట్య శాస్త్ర గ్రంథంలో షష్టాశ్వాసానికి గల ప్రాధాన్యాన్ని తెలుపండి.

[P.T.O.

ఎ భాగము

3. (a) దండి తెలిపిన రీతులను ప్రస్తావించండి. 10

లేదా

(b) వామనుడి ''గుణదోషాలు'' చర్చను వివరించండి.

బి భాగము

(c) కావ్యహేతువులపై దండి దృక్పథాన్ని వివరించండి. 10

లేదా

(d) వామనుని రీతి సిద్ధాంతం విశ్లేషించండి.

ఎ భాగము

4. (a) కావ్య మీమాంస ప్రథమ, ద్వితీయాశ్వాసాలలో రాజశేఖరుడు ప్రతిపాదించిన అంశాలను చర్చించండి. 10

లేదా

(b) వక్రోక్తియే కావ్యజీవితం చర్చించండి.

బి భాగము

(c) కావ్య మీమాంసలో తృతీయాశ్వాసం ప్రాధాన్యతను వివరించండి. 10

లేదా

(d) కుంతకుడి చెప్పిన మార్గ భేదాలను వివరించండి.

ఎ భాగము

5. (a) దశరూపకాల గురించి రాయండి. 10

లే దా

(b) వస్తు ధ్వని–అలంకార ధ్వని–రస ధ్వని గురించి సోదాహరణంగా రాయండి.

బి భాగము

(c) ప్రతాపరుద్ర యశోభూషణం యొక్క నాటక లక్షణాలను పేర్కొనండి. 10

లే దా

(d) ధ్వని అభావవాదాల గురించి రాయండి.

# 7590/2

## FACULTY OF ARTS

## M.A. (Final) Examination

TELUGU

**Paper IV**

(Prantheeya, Sahithyam)

*Time* : 3 *Hours*] [*Max. Marks* : 100

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అన్ని ప్రశ్నలకు మార్కులు సమానము.

1. ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా **ఒక** పేజీకి మించకుండా సమాధానాలు రాయండి. (8 × 2½ = 20)

   (a) పాల్కురికి సోమనాధుని రచనలు

   (b) సుగ్రీవుడు

   (c) ఏకామ్రనాథుడు

   (d) పాములపర్తి సదాశివరావు

   (e) కంచెర్ల గోపన్న

   (f) కంఠీరవం

   (g) సాహు

   (h) నేబతి కృష్ణయామాత్యుడు.

**ఎ భాగము**

2. (a) పాల్కురికి సోమనాధుని రచనా ధోరణిని సోదాహరణంగా రాయండి. 10

   లేదా

   (b) సుగ్రీవ విజయం ఇతివృత్తాన్ని తెలుపండి.

**బి భాగము**

   (c) ప్రతాపరుద్ర చరిత్ర ఆధారంగా నాటి సామాజిక వ్యవస్థను వివరించండి. 10

   లేదా

   (d) దాశరథి శతకం ద్వారా కంచర్ల గోపన్న రామభక్తిని విశ్లేషించండి.

ఎ భాగము

3. (a) సురవరం ప్రతాపరెడ్డి రచనలు–తెలంగాణ జాగృతికి చేసిన దోహదాన్ని అంచనా వేయండి. 10

లేదా

(b) మాడపాటి హనుమంతరావుగారి రచనల్లోని విశేషాలు తెలుపండి.

బి భాగము

(c) గడియారం రామకృష్ణ శర్మ సమాజ సేవా కార్యక్రమాలను పేర్కొనండి. 10

లేదా

(d) శేషాద్రి రమణకవుల రచనల విశిష్టతను పేర్కొనండి.

ఎ భాగము

4. (a) 'అగ్నిధార' కావ్యం ప్రాశస్త్యాన్ని చర్చించండి. 10

లేదా

(b) ప్రజల మనిషిలో ప్రతిబింబించే పోరాట తత్త్వాన్ని విశ్లేషించండి.

బి భాగము

(c) 'అగ్నిధార' లోని అభ్యుదయ భావాలను విశ్లేషించండి. 10

లేదా

(d) ప్రజల మనిషి నవలలో 'కొమురయ్య' పాత్ర ప్రత్యేకతను వివరించండి.

ఎ భాగము

5. (a) గొల్లరామవ్వ ఇతి వృత్తాన్ని తెలుపండి. 10

లేదా

(b) 'కాని కాలం' వస్తే కథా సందేశాన్ని తెలుపండి.

బి భాగము

(c) 'వేల్పుకొండ'కు సంబంధించిన చారిత్రక విషయాలను చర్చించండి. 10

లేదా

(d) దేవులపల్లి రామానుజరావు సమీక్షించిన సారస్వత వికాసాన్ని తెలియజేయండి.

# 7592/2

**FACULTY OF ARTS**

**M.A. (Final) Examination**

TELUGU

**Paper V (a)**

(ప్రబంధం–శతక సాహిత్యం)

*Time* : 3 *Hours*] [*Max. Marks* : 100

**అన్ని** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**అన్ని** ప్రశ్నలకు మార్కులు సమానము.

1. ఈ క్రింది వాటికి సంగ్రముగా వ్యాఖ్యానించండి: (8x2 ½ =20)

(a) రామరాజభూషణుని రచనలు

(b) ఋతు వర్ణనలు

(c) ప్రబంధ లక్షణాలు

(d) సమగ్ర వ్యాఖ్య అనగా

(e) ధూర్జటి రచనలు

(f ) కాసుల పురుషోత్తమ కవి కాలాదుల

(g) దాశరథి

(h) శేషప్ప కవి.

**ఎ భాగము**

2. (a) (i) ప్రబంధం యొక్క స్వరూప, స్వభావాలను తెలిపి, అష్టాదశ వర్ణనలను వివరించండి. (10)

లేదా

(ii) రామరాజభూషణుని జీవిత విశేషాలను, కాలాదులను రాయండి.

**బి భాగము**

(b) (i) వసుచరిత్ర ప్రబంధం యొక్క కథా వస్తువు, శైలి, శిల్పాలను వివరించండి. (10)

లేదా

(ii) వసుచరిత్ర ఇతి వృత్త విశేషాంశాలను తెలపండి.

[P.T.O.

ఎ భాగము

3. (a) (i) వసుచరిత్ర కవితా వైభవమెట్టిది? (10)

లేదా

(ii) వసుచరిత్ర యొక్క రచన, భాషా విశేషాంశాలను తెల్పండి.

బి భాగము

(b) (i) ప్రబంధ కవుల్లో రామరాజభూషణుని విశిష్టత తెల్పండి. (10)

లేదా

(ii) రామరాజభూషణుడి వసుచరిత్రలోని పాత్రల తీరుతెన్నులను వివరించండి.

ఎ భాగము

4. (a) (i) శ్రీసతి ప్రేమ మించగ వరించి విరించి గురుండు కౌతకా (10)
వాసములో సురాళి గొలువం గొలుపై రవికోటి బింబ సం
భాసితమైన యీ శుభ విమానము దప్పక చూచునాదు పే
రాస యెటింగి సైంధవ గజాదులతో నొసనెంబ్రియంబునన్.

లేదా

(ii) ''నలినీ బాంధవ తేజ! యీ శుభ విమానం బెక్కి వేడ్కన్ విని
ర్మల సన్మార్గ విహార హారి నగుచున్ మానీటికిన్ రాకపో
కలుగా నింపు'' మటంచు నిచ్చిన వసుక్ష్మాజుని యావ్యోమయా
నల లామంబుఁబరి గ్రహించె, భువనానందం బమందంబుగాన్.

బి భాగము

(b) (i) శత పత్రేక్షణ వెంట నంటిన వసుక్ష్మాపాలకా లోకమున్ (10)
బ్రతిరో ధింపగ జాలదయ్యె, భవన ప్రాంతోరు కాంతారవే
ల్లిత వల్లీ వలయంబు తచ్చికుర పాళీనీరదాళీ మిళ
స్మృతి కేశీ రసకేకలోక గరుదున్మీల న్మరుల్లోలమై.

లేదా

(ii) గురు విద్వేషికి విప్రయోగి హరణక్రూరురడు మారుండు దాఁ
బర మాప్తుండు, తదీయ భృత్యులు దలపం గాంచన స్తేయత
త్పర గంధానిలముక, మహా మధుపముల్ తన్మె త్రిఁ గాంచెం బిక
స్వరముం బంచమ శబ్ద మిందుకు సుదృగ్జాలంబు రాఁజెల్లనే?

### ఎ భాగము

5. (a) (i) శ్రీ కాళహస్తీశ్వర శతకంలోని భక్తి తత్వాన్ని వివరించండి. (10)

లేదా

(ii) ఆంధ్ర నాయక శతకంలోని చారిత్రక సత్యాలను నిరూపించండి.

### బి భాగము

(b) (i) దాశరథి రచన ''అభినవ దాశరథి శతకము'' లోని వస్తువు విశ్లేషణ ఎట్టిది? (10)

లేదా

(ii) శేషప్ప ''నరసింహ శతకము''లో రచనా వైశిష్ట్యం ఎట్టిది?